بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 4.05.2018 (Telugu)**

## అమురల నాయకుడు, దైవ పులి, ప్రవక్త పులి – హజ్రత్ అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హజ్రత్ హంజ రజియల్లాహు అన్‌హు స్థాయి అంతస్తుల విశ్వాసభరిత ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 4.05.2018 తేదీన – మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం అవతరణ సమయములో అరబ్ జాతి నాగరికత, ప్రవర్తనలు, ఆధ్యాత్మికత పరిస్థితి ఎట్లుండెను. ప్రతి ఇంట్లో యుద్ధము, మద్యపానము, వ్యభిచారము, దోపిడితో సహా అన్ని పాపములుండెను. అల్లాహ్ తఆలాతో గాని, ప్రవర్తనలతో గాని ఎవరికి ఎలాంటి సంబంధము లేకుండెను. ప్రతి ఒక్కరు ఫిర్‌ఔన్ వలె ప్రవర్తించేవారు. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత వారు ఇస్లాంలో చేరినప్పుడు వారిలో దైవ ప్రేమ, ఐక్యత స్ఫూర్తి ఎలా ఏర్పడినదనగా ప్రతి ఒక్కరు దైవ మార్గములో మరణించుటకు సిద్ధమైరి. వారు బైఅత్‌ఉస్తవమును వ్యక్తపరచిరి. తమ కర్మతో దాని ఉదాహరణను చూపిరి. వారిట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతటి విశ్వసనీయత ఉదాహరణ చూపిరనగా దాని మాదిరి ఉదాహరణ గతములో గాని రాబోవు కాలములో గాని కనిపించదు. కాని అల్లాహ్ తఆలా తలచుకున్నచో మరల అలాగే చేయగలడు. ఈ ఉదాహరణలతో ఇతరులకు ప్రయోజనము కలుగును. వారు తమ జమాఅత్ గురించి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇటువంటి ఉదాహరణలను పుట్టించవచ్చును. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా అనచరులను ప్రశంసించుచు ఎంత గొప్పగా చెప్పెను. **మినల్ మొమినీన రిజాలున్ సదఖూ మా ఆహదుల్లాహ అలైహి ఫమిన్‌హుమ్ మన్ ఖజా నహ్‌బహు వమిన్‌హుమ్ మన్‌యన్‌తజిర్** అనగా విశ్వాసులలోని కొదరు పురుషులున్నారు. వారు అల్లాహ్ తఆలాతో చేసిన తమ వాగ్దానమును నిజము చేసితిరి. కనుక వారిలోని కొందరు తమ ప్రాణములు సమర్పించిరి, మరికొందరు తమ ప్రాణములు సమర్పించుటకు నిరీక్షించుచున్నారు. అనుచరుల ప్రశంస గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల సూక్తులను సమకూర్చడం కంటే మరో గొప్ప ఆదర్శము లేదు. కనుక పుణ్యముల, త్యాగముల ఈ ఉదాహరణలు మన కొరకు గొప్ప ఆదర్శము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను అనుచరుల సంఘటనలను ప్రస్తావించుచుంటిని. వారిలో బద్రి అనుచరులు కూడ వుండిరి. కొందరు ఇతరులు కూడ వుండిరి. బద్రి అనుచరులు ఒక ప్రత్యేక స్థాయి కలిగివున్నందున మొదట వారి ప్రస్తావన చేయాలని నేను భావించితిని. వారితో అల్లాహ్ తఆలా ఇష్టపడెను. వారు అల్లాహ్ తఆలా ఇష్టమును పొందిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ గురించి ప్రస్తావించెదను. వీరు **అమరుల నాయకుల**ను బిరుదుతో సుప్రసిద్ధులు. ఇదే విధముగా దైవ పులి, ప్రవక్త పులి అను బిరుదుతో కూడ ఖ్యాతి గడించిరి. ఖురైషీల నాయకులైన హజ్రత్ అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హజ్రత్ హంజ. కనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వీరు చిన్నాన అగుదురు. హజ్రత్ హంజ తల్లి పేరు హాల. వీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు చిన్నాన కుమార్తెనే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే హజ్రత్ హంజ రెండు సంవత్సరములు పెద్ద. మరో కథనము ప్రకారము 4 సంవత్సరములు పెద్ద. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ హంజ స్థన్య సోదరులు కూడ. ఎందుకనగా ఒక బానిసరాలు షుయాబ వీరిద్దరికి స్థన్యమిచ్చెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రవక్తగా ప్రకటించుకొన్న తరువాత 6వ సంవత్సరములో దారె అర్ఖమ్ (అర్ఖమ్ గారి గృహము) కాలములో ఇస్లాం స్వీకరించు అనుగ్రహము పొందిరి. హజ్రత్ హంజ ఇస్లాం స్వీకరించిన సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) చరిత్రాత్మక సంఘటనల రూపంలో తమ ప్రత్యేక విధానములో ప్రస్తావించిరి. దాని సారాంశమును నేను ప్రస్తావించెదను. ఒక రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫా–మర్వా అను పర్వతముల మధ్య ఒక రాయిపై కూర్చొని దైవ ఏకత్వమును ఎలా స్థాపించాలనే చింతనలో

లీనమైవుండిరి. ఇంతలోనే ఆబూజహెల్ వచ్చెను. అతడు వారిని అతి దారుణంగా దూషించసాగెను. వారు మౌనముతో అతని దూషణలను వింటూ భరించిరి. ఒక్క అక్షరము కూడ ఎదురు చెప్పలేదు. దురదృష్టవంతుడైన అబూజహెల్ మనసు నిండా దూషించిన తరువాత ముందుకు వచ్చి వారి ముఖమున దెబ్బ కొట్టెను. అయినను వారు ఏమియును అనలేదు. అక్కడే హజ్రత్ హంజ గృహముండెను. రోజు ఉదయం బాణము పట్టుకొని వేటకు వెళ్లడం సాయంత్రం తిరిగి ఇంటికి రావడం వారి అలవాటుగా వుండెను. అబూజహెల్ ఇదంతా చేస్తున్నప్పుడు హజ్రత్ హంజ బానిస రాలు గుమ్మం వద్ద నిలబడి ఈ దృశ్యమును గమనించుచుండెను. కాని నిస్సహాయ స్థితిలో ఏమియును అనలేక చూస్తుండిపోయినను మనసులోనే చింతించుచుండెను. సాయంత్రం హజ్రత్ హంజ వేట నుండి తిరిగి వచ్చిన తరువాత నీకు సిగ్గు లేదా? పెద్ద వీరునిలా తిరుగుతుంటావు అని బానిసరాలు అనెను. ఏమి జరిగినది? అని హజ్రత్ హంజ ఆశ్చర్యముతో ప్రశ్నించెను. ఆ బానిసరాలు ఇట్లనెను. విషయమేమనగా మీ అన్నయ్య కుమారుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక్కడ కూర్చొని వుండగా అబూజహెల్ వచ్చి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసెను. హద్దులు దాటి దూషించెను. అనంతరం ముఖముపై కొట్టెను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురు చెప్పకుండా మౌనముగా వినిరి. హజ్రత్ హంజ తమ బానిసరాలితో ఈ సంఘటన వినగానే వారి కన్నులలో కర్తము ప్రవహించెను. వారి వంశ అభిమానము ఉప్పొంగెను. విశ్రాంతి తీసుకొకుండానే కోపముతో తక్షణమే కాబా వైపు వెళ్లిరి. మొదట వారు కాబా చుట్టు ప్రదక్షిణ చేసిరి. అనంతరం అబూజహెల్ కూర్చున్న సమావేశము వైపు వెళ్లిరి. అతడక్కడ గొప్పలు చెప్పుకుంటూ ఈ సంఘటనను అతి ఆనందముతో చెప్పుచుండెను. నేడు నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా దూషించినాను, ఈ రకంగా ప్రవర్తించానని గర్వములో చెప్పుచుండెను. హంజ ఆ సమావేశమునకు చేరుకోగానే హజ్రత్ హంజ తమ బాణమును చాలా గట్టిగా అబూజహెల్ తలపై కొట్టి ఇట్లనిరి. నీవు నీ వీరత్వమును ప్రకటించుచున్నావా? నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఈ విధముగా అవమానపరిచానని ప్రజలకు వినిపించుచున్నావా? నీలో ధైర్యమున్నచో నా ముందు చెప్పు. అప్పుడు అబూజహెల్ మక్కాలో గొప్ప వీర రాజునిగా చలామణి అగుచుండెను. జాతికి నాయకుడిగా వుండెను. అతని మిత్రులు ఈ దృశ్యమును చూడగానే వారు అతి ఉద్రేకముతో లేచి, హజ్రత్ హంజపై దాడి చేయదలచిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా దూషణలను భరించినందు, ఇప్పుడు హంజ వీరత్వము వలన భయానికి గురై మధ్యలో కల్పించుకొని దాడి చేయకుండా వారిని నివారించెను. వాస్తవానికి నేనే కొంచెం అతిగా ప్రవర్తించితిని, హంజ అంటున్నది నిజమేనని అతడనెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తమ ప్రత్యేక పద్ధతిలో ఇట్లు వ్రాసిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫా-మర్వా పర్వతముల నుండి తిరిగి ఇంటికి వెళ్లినప్పుడు ఎదురు జగడమాడడం నా పని కాదు, సహనముతో దూషణలను భరించవలెనని తమ మనసులో ఊహించుకొనిరి కావచ్చును. కాని అల్లాహ్ తఆలా ఆకాశమున ఇట్లనుచుండెను. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు జగడమాడుటకు సిద్ధముగా లేవు, కాని నీ బదులు నీ శత్రువులను ఎదురించుటకు మేము నీకు అండగా లేమా? అల్లాహ్ తఆలా అదే రోజు అబూజహెల్ను ఎదురించు ఒక విశ్వసనీయున్ని వారికి ప్రసాదించెను. అబూజహెల్ తలపై బాణము కొట్టిన సమావేశములోనే హజ్రత్ హంజ తమ విశ్వాసమును ప్రకటించుచు అబూజహెల్నుద్దేశించి ఇట్లనిరి. నేను దైవ ప్రవక్తను, దైవదూతలు నాపై అవతరిస్తారని అన్నందుకు మాత్రమే నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించినావా? గట్టిగా వినండి! నేను కూడ నేటి నుండి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమునే ఆచరిస్తాను. ముహమ్మద్ సల్లం ప్రకటించునదే నేను కూడ ప్రకటించుచున్నాను. నీలో ధైర్యమున్నచో నన్ను ఎదురించుము. ఇలా ప్రకటించి హంజ ఇస్లాంలో చేరిరి. హజ్రత్ హంజ ముస్లిం అయిన తరువాత మక్కా ముస్లిముల విశ్వాసము దృఢమయ్యెనని కథములలో ప్రస్తావన గలదు. హజ్రత్ హంజ కూడ ఇతర ముస్లిములతో పాటు మదీనా ప్రస్థానము చేసిరి.

మదీనా ప్రస్థానము చేసిన తరువాత ఖురైషీయుల కుట్రలు నిలిచిపోలేదు. అందుకే ముస్లిములు చాలా జాగరూకులుగా వుండవలసి వుండెను. అవిశ్వాసుల కదలికలపై నిఘా వుంచవలసివుండెను. కథనములో ఇట్లు గలదు. ఖురైషీయుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్య

బృందములను పంపవలసి వుండెను. వీటిలో హ(జత్ హంజకు అసాధారణ సేవలందించు అను(గహము కలిగెను. రబీవుల్ అవ్వల్ రెండు హి(జిలో హ(జత్ హంజ నాయకత్వములో ముప్పై చురుకైన వలసదారులతో కూడిన సైనిక బృందమును (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక (ప్రాంతము వైపు పంపిరి. హంజ తమ మి(త్రులతో కలిసి వేగంగా అక్కడికి చేరుకోగా అక్కడ మక్కా అతి పెద్ద నాయకుడు అబూజహెల్ మూడు వందల సైనికులతో ఒక సైన్యమును తీసుకొని వారిని స్వాగతించుటకు సిద్ధముగా వుండెను. ముస్లిముల సంఖ్య కంటే వీరు పది రెట్లు ఎక్కువుండిరి. ఇద్దరు ఎదురెదురుగా నిలబడి యుద్ధమునకు సిద్ధమైరి. యుద్ధము మొదలగుతుందనగా ఆ (ప్రాంత నాయకుడు మజ్దీ బిన్ అమర్ అల్‌జహ్‌ని ఇద్దరికి సంబంధించిన వ్యక్తి అయినందున మధ్యలో వచ్చి నివారించెను. యుద్ధము తృటిలో తప్పిపోయెను.

మదీనాకు వలస వచ్చిన తరువాత ఇతర ముస్లిముల వలె హ(జత్ హంజ ఆర్థిక పరిస్థితి కూడ క్షీణించెను. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక రోజు హ(జత్ హంజ (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఆదాయము పొందుటకు ఏదో ఒక సేవ నాకు అప్పగించండని అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హంజా! తన ఆత్మ గౌరవమును నిలబెట్టుకొనుటకు ఎక్కువ ఇష్టపడతావా లేక దానిని చంపుకొనుటకు ఇష్టపడతావా? నేను దానిని నిలబెట్టుకొనుటనే ఎక్కువ ఇష్టపడతానని హ(జత్ హంజ సమాధానమిచ్చిరి. అటులైనచో దుఆలపై అధిక (శద్ధ చూపమని (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్ల అని, కొన్ని (ప్రత్యేక దుఆలు కూడ నేర్పించిరి. ఈ దుఆను తప్పక చేయమని ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. **అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక బిఇస్మికల్ ఆజమ్ వరిజ్వానికల్ అక్బర్** అనగా ఓ అల్లాహ్! నేను నీ అతి గొప్ప నామము, నీ అతి ఇష్టమును సూచించుచు యాచించుచున్నాను. వారు అనంతరం సదా దీని సత్ఫలితములు పొందిరి.

హి(జి రెండవ సం॥ (ప్రఖ్యాత బదర్ యుద్ధము సంభవించెను. బదర్ (ఘజ్వా) యుద్ధము సమయమున అవిశ్వాసుల తరపున అస్వద్ బిన్ అబ్దుల్ అసద్ మఖ్జూమి ముందుకు వచ్చెను. ఇతడు అతి దుర్మార్గునిగా వుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీటి తొట్టె నుండి నేను తప్పక నీరు (తాగుతాను లేదా దానిని పనికిరాకుండా చేస్తాను లేదా దానిని నాశనం చేస్తాను లేదా దాని దగ్గర మరణింతునని అతడు (ప్రమాణము చేసివుండెను. అతడిదే ఉద్దేశముతో వచ్చెను. హ(జత్ హంజ అతన్ని ఎదురించుటకు వచ్చిరి. వారిద్దరు ఎదురుపడ్డప్పుడు హ(జత్ హంజ ఖడ్గముతో దాడి చేసి అతని సగం కాలును నరికివేసిరి. అతడు తొట్టె దగ్గర వుండెను. అతడు (క్రింద పడిపోయినను తన (ప్రమాణము పూర్తి చేయుటకు తొట్టె వైపు కదిలెను. హ(జత్ హంజ అతన్ని వెంబడించి మరో దాడితో అతన్ని హతమార్చిరి.

హ(జత్ అలీ (రజి) ఘజ్వా బదర్ గురించి ఇట్లు తెలిపిరి. ఇందులో అవిశ్వాసుల సంఖ్య ముస్లిముల కంటే చాలా ఎక్కువగా వుండెను. అల్లాహ్ తఆలాతో దుఃఖకర, బాధతప్త దుఆలు చేయుచు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రా(త్రంతా గడిపిరి. హ(జత్ అలీ (రజి) ఇట్లనిరి. ఉత్బ బిన్ రబీఅ, అతని వెనుక అతని కుమారుడు, అతని సోదరుడు ముందుకు వచ్చి మమ్ములను ఎవరు ఎదురిస్తారని గట్టిగా అరిచిరి. మేము మా చిన్నాన కుమారులతో యుద్ధము చేయదలచితిమని ఉత్బా అనెను. ఓ హంజ, ఓ అలీ, ఓ ఉబైద బిన్ హారిస్ ముందుకు వెళ్లండని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. ఉత్బాకు ఎదురుగా హంజ వెళ్ళగా నేను షైబా వైపు వెళ్లితిని. ఉబైద్ వలీద్‌నకు ఎదరుగా వెళ్లెను. హ(జత్ అలీ, హ(జత్ హంజ తమ (ప్రత్యర్థులను హతమార్చిరి. హ(జత్ హంజ వీరత్వము ఎంతగా వుండెననగా బదర్ యుద్ధములో పెద్దపక్షి (ఓస్ట్రిచ్) రెక్కలను యుద్ధ సంకేతముగా కట్టుకొని అవిశ్వాసులలో భయ(భాంతిని రేకెత్తించిరి. హ(జత్ అబ్దు(ర్రహ్మాన్ ఔఫ్ ఇట్లు తెలిపిరి. ఉమయ్యా బిన్ ఖల్ఫ్ ఖుజైయుల నాయకుడు మక్కాలో హ(జత్ బిలాల్‌ను హింసించేవాడు. ఘజ్వా బదర్‌లో అన్సార్ ద్వారా హతమయ్యెను. పెద్ద పక్షి రెక్కలు తమ ఛాతిని కట్టుకొన్న ఈ వ్యక్తి ఎవరని అతడు అడిగెను. వీరు అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు హంజ అని అని నేను తెలిపితిని. ఇతడే అందరికంటే ఎక్కువ మాకు నష్టము కలిగించెనని ఉమయ్యా అనెను. ఘజ్వా బదర్‌లో హ(జత్ హంజ పాల్గొనటాన్ని ఆంగ్ల చరి(త్రకారుడు సర్ విలియమ్ మియూర్ ఇట్లు (వ్రాసెను. పెద్ద పక్షి రెక్కలతో హ(జత్ హంజ (ప్రతి చోట (ప్రత్యేకంగా కనిపించేవారు. చాలా నాయకులను వారు యుద్ధములో హతమార్చిరి. ఘజ్వా ఉహద్‌లో హ(జత్ హంజ వీరోచితంగా పోరాడిరి. వారి ఈ ధైర్యము అవిశ్వాసులకు చాలా కోపము తెప్పిరెను.

బుఖారి (హదీసు గ్రంధము)లో దీని వివరాలిట్లు గలవు. ఉమైర్ బిన్ ఇస్‌హాఖ్ ఇట్లు తెలిపెను. ఉహద్ రోజున అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హంజ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట రెండు ఖడ్గములతో యుద్ధము చేయుచుండిరి. నేను దైవ పులినని అనుచుండిరి. ఒక సారి ముందుకు వెల్లి మల్లీ వెనక్కి వచ్చేవారు. ఇంతలోనే జారి తలకిందులుగా పడిపోయిరి. వారిని అస్వద్ అను మూర్ఖుడు హతమార్చెను. అతడు బర్ఛీతో దాడి చేసి వారిని హతమార్చెనని అబూఉసామా తెలిపిరి. వలస తరువాత 32వ నెలలో హ్రజత్ హంజ అమరులైరి. అప్పుడు వారి వయసు 59 సం॥లుండెను. సీరత్ ఇబ్నె హశ్శామ్ (చరిత్ర పుస్తకము)లో ఇట్లు గలదు. హ్రజత్ హంజ మృతదేహం వద్ద ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలిచి ఇట్లనిరి. ఓ హంజ! నీ ఈ ఆపద కంటే ఎక్కువ ఆపద నాకెన్నడు అందదు. నేను ఇంతకంటే బాధాకరమైన దృశ్యమును ఎన్నడు చూడలేదు. ఏడు ఆకాశములలో అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు అల్లాహ్, అతని ప్రవక్త పులి అని వ్రాయబడినట్లు జిబ్రాయీల్ వచ్చి నాకు తెలిపెను.

హ్రజత్ జుబైర్ (రజి) ఇట్లు తెలిపిరి. ఘజ్వా ఉహద్ రోజున చివరలో నా తల్లి హ్రజత్ సఫియ్య చాలా వేగంగా వచ్చుచు కనిపించిరి. అమరుల మృతదేహాలను ఒక మహిళ వచ్చి చూడడాన్ని నబీ కరీం సల్లల్లాహుఅలైహి వసల్లం మంచిది కాదని భావించి, ఆమెను నిలువరించండని అనిరి. నేను పరుగెత్తుకుంటూ వెళ్ళి వారికి అడ్డు చెప్పితిని. ఆమె నా యదపై కొట్టి నన్ను వెనక్కి నెట్టి వేసి ఇట్లనిరి. ప్రక్కకు తప్పుకో! నేను మీ రెవరి మాట వినను. మీరు ఆ మృతదేహాలను చూడకూడదని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరని నేను వారికి తెలిపితిని. ఇది వినగానే వారు ఆగిపోయిరి. తమ వద్ద నున్న రెండు వస్త్రములిచ్చి నేను హంజ కొరకు తీసుకొచ్చితినని అనిరి. ఎందుకనగా వారు అమరులైనట్లు నాకు తెలిసిపోయెను. ఆ కాలపు విధేయత ఇట్లు వుండెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినారని వినగానే బాధలో వున్నను ఉద్రేకములో వున్నను వెంటనే తమ మనోభావాలను అదుపు చేసుకొని, ఆగి పోయిరి. ఇది సంపూర్ణ విధయేత. ఒకే వస్త్రములో హ్రజత్ హంజను సమాధి చేసిరి. వారి తలపై కప్పినచో రెండు కాళ్లు బయటికి వచ్చేవి. కాళ్లపై కప్పినచో తల బయటికి వచ్చేది. కనుక అర్ఖుఖర్ గడ్డి వేసి కాళ్లు కప్పి చద్దరతో తల కప్పాలని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి. ఆ రోజు ఇతర అమరులతో పాటు హ్రజత్ హంజ మృతిదేహానికి 70 సార్లు అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. ఎందుకనగా ప్రతి సారి హ్రజత్ హంజ మృదదేహము అక్కడే వుండేది. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

వీరు అల్లాహ్ తఆలాతో ఇష్ట పడిరి. అల్లాహ్ తఆలా వీరితో ఇష్టపడెను. వసతులున్నచో తమ సోదరులకు ఇచ్చేవారు. తమ గత స్థితిని గుర్తుంచుకునే వారు. అల్లాహ్ తఆలా వారందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

హ్రజత్ హంజ అమరులైనప్పుడు కాబ్ బిన్ మాలిక్ ఒక శోక పద్యము ఇట్లు వ్రాసిరి. నా కనులు కన్నీరు కార్చుచున్నవి. హంజ మృతిపై రోధించుటకు వాటికి పూర్తి హక్కు గలదు. కాని దేవుని పులి మరణించినందున ఏడ్చి, రోధించడంతో ఏమి సాధించవచ్చును. దేవుని పులి ఏ ఉదయం అమరులైనారో నేడు ఒక వీరుడు అమరులైనాడని ప్రపంచము పలికెను. అల్లాహ్ తఆలా ఆ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి త్యాగముల ఉదాహరణలను ముస్లిములు నేడు గుర్తుంచుకోవలెను. వారు తమ పుణ్యముల ఆదర్శములను స్థాపించిరి. వాటిని ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................